# ఈవీఈ ఓపెన్ విన్నర్స్‌గా తాడేపల్లి, జి.కొండూరు



బహుమతులతో తాడేపల్లి, జి.కొండూరు జట్టు సభ్యులు

**విజయవాడ రూరల్, జనవరి 15 (ఆంధ్రప్రభ) :** సంక్రాంతి పండుగ సందర్భంగా విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ఈడా వేదాద్రి ఇంజనీర్స్ (ఈవీఈ) ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో కొత్తూరు తాడేపల్లి, జీ కొండూరు జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో విజేతలుగా నిలిచాయి. సంక్రాంతి పండుగ సమయంలో యువత కోడి పందేలు, జూదానికి దూరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్, ఇంజనీర్ ఈడా వేదాద్రి 12 ఏళ్లగా ఓపెన్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నారు. చివరి రోజైన బుధవారం ఫైనల్ నిర్వహించారు. ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్ ఈడా వేదాద్రి, కుటుంబ సభ్యులతోపాటు మిత్రులు కారంపూడి శ్రీనివాసరావు, పలగాని గువయ్య, చనుమోలు రాజి, కోనేరు శ్రీకాంత్, అంకెం విష్ణు చైతన్య విజేతలకు బహుమతులను అందజేశారు. వేదాద్రి మాట్లాడుతూ, ఓపెన్ బ్యాడ్మింటన్ పోటీలలో స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బ్యాడ్మింటన్‌లో ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# ఘనంగా ముగిసిన వాలీబాల్ పోటీలు

- మహిళా విభాగంలో సిద్దిపేట జిల్లా ప్రథమం
- పురుషుల విభాగంలో విశాఖపట్నం జిల్లా ప్రథమం
- అందరినీ అలరించిన జబర్దస్త్ కళాకారుల ప్రదర్శనలు
- హాజరైన ప్రదీప్, అనంత్ శ్రీరామ్, పితాని, అంగర, వాకాడ తదితర ప్రముఖులు



**పాలకొల్లు ప్రతినిధి, జనవరి15 (ఆంధ్రప్రభ):** స్థానిక హ్యాట్రిక్ ఎమ్మెల్యే, ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర జలవనరుల అభివృద్ధిశాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిసాయి. స్థానిక బి.ఆర్.ఎం.వి మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కలిదిండి రామరాజు (ఆడిటర్) సౌత్ స్టేట్‌లెవెల్ వాలీబాల్ పోటీలు పురుషులకు, మహిళలకు వేరువేరు విభాగాల్లో నిర్వహించారు. అదేవిధంగా నియోజకవర్గస్థాయిలో ముగ్గులపోటీలు నిర్వహించారు. తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలకు తగ్గట్టుగా వివిధ ప్రదర్శన కళారూపాలను ఏర్పాటుచేశారు. ముగింపుసభలో బహుమతిప్రదానోత్సవానికి అతిథులుగా ప్రముఖ సినీనటుడు ప్రదీప్, సినీగేయరచయిత చేగొండి అనంతశ్రీరామ్, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, నర్సాపురం ఆర్డివో దాసి రాజు తదితరులు వేదికను అలంకరించి మాట్లాడారు. అనంతరం అతిథులను మంత్రి రామానాయుడు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. మూడు రోజులపాటు నిర్వహించిన సౌత్ స్టేట్‌లెవెల్ వాలీబాల్ పోటీల్లో మహిళావిభాగంలో సిద్దిపేట జిల్లాజట్టు ప్రథమస్థానం సాధించగా, పురుషుల విభాగంలో విశాఖపట్నం జిల్లాజట్టు ప్రథమంలో నిలిచి ట్రోఫీలను అందుకున్నారు. అదేవిధంగా మహిళావిభాగంలో ఎన్‌బిపి ట్రస్టు విజయవాడ జట్టు, విశాఖ జిల్లాజట్టు, కడప స్పోర్ట్స్ జిల్లాజట్టు, నిజామాబాద్ జిల్లాజట్టు వరుసగా ద్వితీయ, తృతీయ, నాల్గవ, ఐదవ స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు. పురుషుల విభాగంలో ప్రకాశం, పశ్చిమగోదావరి, విజయవాడ జిల్లా జట్లు వరుస స్థానాల్లో నిలిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు తెలుగు సాంప్రదాయదుస్తుల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈవేడుకలో పాలకొల్లు పరిసర ప్రాంతాలనుండి వేలాదిగా ప్రజలు కుటుంబసమేతంగా తరలివచ్చారు. అదేవిధంగా మంత్రి రామానాయుడు అభిమానులు, కూటమి కార్యకర్తలు, వీరమహిళలు, చిన్నారులు అధికసంఖ్యలో హాజరయ్యి సంక్రాంతి సంబరాలను విజయవంతం చేశారు.




## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

### వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30 జనవరి, 2025**న మ॥**03.00**గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512651 | ఎల్లి ఎన్ కుమార్ | తండ్రి ఎల్లి | 3-38, పడమట వీధి, ధర్మాజిగూడెం, లింగపాలెం మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్- 534462 | 12-08-2024 | 137528.46 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

**సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**



## ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Aadhar Housing Finance Ltd

కార్పొరేట్ కార్యాలయం: 802, నటరాజ్ బై రుస్తుంజీ, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, సర్ ఎం.వి.రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబాయి - 400069, మహారాష్ట్ర.
**భీమవరం శాఖ:** నెం. 22-11-9, మావుళ్ళమ్మ గుడివీధి, సండే మార్కెట్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201, ఆంధ్రప్రదేశ్
**ఏలూరు శాఖ:** డి.నెం. 23బి-511, 2వ అంతస్తు, రామచంద్రరావు పేట, ఏలూరు, పశ్చిమ గోదావరి-534002 (ఆం.ప్ర).

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 (1)తో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద దిగువ సంతకందారు ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) ("సదరు రుణగ్రహీత(లు)")కు అధీకృత అధికారి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి వారికి జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీసు(లు) లో పేర్కొనబడిన మొత్తాలను, అవి దిగువ కూడా ఇవ్వబడినవి, తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. పై దానికి సంబంధించి సదరు రుణగ్రహీత(లు) లకు ఇందుమూలముగా మరోసారి తెలియజేయునది ఏమనగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా వ్రాయబడిన ఏదేని ఇతర దస్తావేజులు / వ్రాతలతో చదవబడే రుణ ఒప్పందం క్రింద దిగువ పేర్కొనబడిన తేది (ల) నుండి చెల్లింపు మరియు/ లేదా పరిష్కారమయ్యే తేదీ(లు) వరకు చెల్లించవలసిన, సదరు డిమాండ్ నోటీసు (లు) లో వివరించిన విధంగా తదుపరి వడ్డీతోపాటు దిగువ పేర్కొనబడిన మొత్తాలను ఈ నోటీసు ప్రచురణ నుండి 60 రోజులలోపు, ఎహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించగలరు. రుణం యొక్క బాకీ తిరిగి చెల్లించేటకొరకు హామీగా వరుసగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా ఎహెచ్‌ఎఫ్‌ఎల్ కు దిగువ ఆస్తులు తనఖా ఉంచబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(ల)/ సహరుణగ్రహీత/ గ్యారంటారు (ల) యొక్క పేరు | డిమాండు నోటీసు తేదీ & మొత్తం | స్థిరాస్తి యొక్క వివరం |
|---|---|---|---|
| 1. | (లోన్ కోడ్ : 27000000010 భీమవరం శాఖ ) శ్రీనివాస్ సింగులూరి (రుణగ్రహీత) లక్ష్మి సింగులూరి (సహ-రుణగ్రహీత) | 09-01-2025 ₹ 5,58,220.00 | 61.66 చ.గ.ల విస్తీర్ణంగల ఖాళీ ఇంటి స్థలము, ఆర్.ఎస్.నెం. 112/1, 112/1బి1, 112/1బి, 112/2బి, 112/3బి, రీ-సర్వే నెం. 112/3డి, ప్లాట్ నెం.23, డి.నెం. 8-3-10 దగ్గర, జువ్వలపాలెం, తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ, తాడేపల్లిగూడెం ఎస్ఆర్‌ఓ, పశ్చిమగోదావరి జిల్లా-534102, ఆంధ్రప్రదేశ్. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.23లో తూర్పువైపు స్థలము **పడమర:** ప్లాట్ నెం.22, **ఉత్తరం:** పాలూరి రాముడు, పాలూరి సత్యనారాయణ, పాలూరి ధనరాజు, ఆలమూరు బలసమ్మ మొదలగు వారి ఆస్తి మరియు **దక్షిణం:** 20 అడుగుల వెడల్పు రోడ్డు. |
| 2. | (లోన్ కోడ్ : 23210000085 ఏలూరు శాఖ ) జితేంద్రవెంకటప్రదీప్ పెద్దిసెట్టి (రుణగ్రహీత) రామజ్యోతి పెద్దిసెట్టి (1వ సహ-రుణగ్రహీత) పెద్దిసెట్టి రాటాలు రాజు (2వ సహ-రుణగ్రహీత) | 09-01-2025 ₹ 10,36,031.00 | ఆర్‌సిసి భవనంతో ఎకరాలు 0.17.1/2 సెంట్లు లేదా 840 చ.గ.ల విస్తీర్ణంగల స్థలము, ఆర్.ఎస్.నెం. 347/1, డి.నెం. 1-70, డోర్ నెం. 2-33 దగ్గర, వైఎస్ఆర్ బొమ్మ దగ్గర, రామసింగవరం గ్రామం, కూచింపూరి గ్రామ పంచాయతీ, పెదవేగి మండలం, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ఏలూరు ఎస్ఆర్‌ఓ, పాత పశ్చిమ గోదావరి జిల్లా -534450, ఆం.ప్ర. **సరిహద్దులు : తూర్పు:** త్రోవ, **పడమర:** త్రోవ, **ఉత్తరం:** పెద్దిసెట్టి చంద్రయ్యకు చెందిన భూమి మరియు **దక్షిణం:** పెద్దిసెట్టి చంద్రయ్యకు చెందిన భూమి. |
| 3. | (లోన్ కోడ్ : 23210000270 ఏలూరు శాఖ ) స్వర్ణాల ధర్మదాసు (రుణగ్రహీత) స్వర్ణాల ఎస్తేరు (సహ-రుణగ్రహీత) | 09-01-2025 ₹ 10,33,687.00 | 145 చ.గ.లు లేదా 120.35 చ.మీ.ల విస్తీర్ణంలో ఆర్‌సిసి ఇల్లు, పశ్చిమ గోదావరి జిల్లా, కామవరపుకోట సబ్‌రిజిస్ట్రార్, కామవరపుకోట మండలం, తడికలపూడి గ్రామ పంచాయతీ, అడమిల్లి గ్రామం, ఇందులో ఆర్.ఎస్.నెం.315, ఇందులో 145 చ.గ.లు లేదా 120.35 చ.మీ.ల విస్తీర్ణం, ఇందులో ఆర్.సి.సి ఇల్లు డి.నెం. 5-47. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** స్వర్ణాల రాఘవులుకు చెందిన ఇల్లు, **ఉత్తరం:** బొడ్డు గంగారావు మరియు బొడ్డు ఏసుబాబుకు చెందిన భవనములు మరియు **దక్షిణం:** స్వర్ణాల రాములుకు చెందిన భవనం. |
| 4. | (లోన్ కోడ్ : 23210000393 ఏలూరు శాఖ ) గొరిపర్తి మణికంఠ (రుణగ్రహీత) గొరిపర్తి సత్యవతి (సహ-రుణగ్రహీత) | 09-01-2025 ₹ 11,48,895.00 | 145 చ.గ.లు లేదా 120.35 చ.మీ.ల విస్తీర్ణంగల స్థలము, ఎస్ఆర్‌ఓ చింతలపూడి, పశ్చిమ గోదావరి జిల్లా, దెందులూరు మండలం, దెందులూరు గ్రామ పంచాయతీ, దెందులూరు, డి.నెం. 6-129, ఆర్.ఎస్.నెం. 492-36 దిగువ సరిహద్దులు: **తూర్పు:** గొరిపర్తి నాంచారమ్మకు చెందిన స్థలము, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** కట్టా సుకాలుకు చెందిన భవనం, మరియు **దక్షిణం:** ఎసిసి షెడ్ పండి రామారావు. |

ఒకవేళ **సదరు రుణగ్రహీతలు** పైన పేర్కొనబడిన విధంగా ఎహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించడంలో విఫలమైతే, వ్యయాలు మరియు పరిణామాలకు సదరు రుణగ్రహీతల పూర్తి రిస్కుతో చట్టం యొక్క సెక్షన్ 13 (4) మరియు వర్తించే రూల్స్ క్రింద పై హామీగల ఆస్తులపై ఎహెచ్‌ఎఫ్‌ఎల్ వారు చర్య తీసుకొనగలరు. ఎహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పద్ధతుల ద్వారా పైన పేర్కొనబడిన ఆస్తులు బదలాయించుటకు చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధించబడినారు. సదరు చట్టం యొక్క నిబంధనలు లేదా రూల్స్‌ను ఉల్లంఘించే లేదా ఉల్లంఘించుటకు ప్రయత్నించే ఎవరేని వ్యక్తి చట్టం క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా జైలు శిక్ష మరియు / లేదా అపరాధ రుసుము విధింపబడుట కొరకు బాధ్యుడవుతాడు.

**ప్రదేశం : భీమవరం మరియు ఏలూరు**
**తేది : 16-01-2025**

**సం/- అధీకృత అధికారి**
**ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**